జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 22 | నవంబర్ | 2025 | పేజీలు : 7

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్స వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూని వర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అను గుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరి శీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆడిటోరియం

మిగతా 2 లో...

సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసం స్థల్లో విద్యార్థుల రవాణా భద్రతపై పెద్ద ప్రశ్నలు లేవుతున్నాయి. ఫిట్ నెస్ లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా బస్సులు పిల్లలను స్కూళ్లు, కాలేజీలకు తీసుకెళ్తున్న.. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సిన అధికా రులు మాత్రం ఏమీ చూడనట్టు పక్కన కూర్చున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం నడు పుతున్న విద్యాసంస్థల్లోనే భద్రతా ప్రమా ణాలు ఇలా గాలికొదిలేయడంతో, తల్లిదం డ్రుల్లో అసహనం పెరుగుతోంది. యాజ మాన్యం కోట్ల రూపాయలు వెచ్చించి స్కూళ్లను అభివృద్ధి చేస్తుంటే.. ఆ సౌకర్యా లను వాడుకుంటూ కాంట్రాక్టర్లు మాత్రం తమకు నచ్చినట్టు వ్యవహరిస్తున్నారు.

- ఇల్లందు, ప్రజాజ్యోతి

## ప్రమాదం జరిగితే...
# బాధ్యులెవరు..?




- సింగరేణి స్కూల్ కు చెందిన 2 ప్రైవేట్ బస్సులు సీజ్
- ఈనెల 13న అధికారుల తనిఖీలు
- పిట్ నెస్, ఇన్సూరెన్స్ లేకపోవడమే కారణం
- వారం రోజులుగా విద్యార్థుల అవస్థలు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం!
- ప్రత్యామ్నాయం ఏర్పాటు పట్ల కాలయాపన
- ఏమైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు
- కార్మిక సంఘ నేత కుమారుడే కాంట్రాక్టర్ గా బయటపడటం సంచలనం

2 లో..

# ముస్తిబండలో రోడ్డు ప్రమాదం

- ఐదు విద్యుత్ పోల్స్ ధ్వంసం






**దమ్మపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం, ముస్టిబండ గ్రామ పరిధిలో శుక్ర వారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఐదు విద్యుత్ పోల్స్ ధ్వంసమ య్యాయి. ఈ ప్రమాదంలో ఒక వాహనం, విద్యుత్ స్తంబాలు, ఆర్.టి.సి బస్సుకు నష్టం సంభవిం చింది. దమ్మపేట పోలీసు వారు అందించిన సమాచారం మేరకు,శు క్రవారం ఉదయం 7.30 గంటల సమయంలో చింతలపూడి మండ లం, నామవరం గ్రామానికి చెందిన భుక్య అజయ్ తన వాన్ (ఎపి39 డబ్లుబి 1957) ను నిర్లక్ష్యం గా నడు పుతూ ముస్తిబండ క్రాస్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్ పైకి వచ్చాడు. ఈ సమ యంలో వాన్ నేరుగా ఆర్.టి.సి బస్సు (టియస్28 జెడ్ 0094) ను ఢీకొట్టింది. ఈ ఢీకొట్టిన దెబ్బతో

మిగతా 2 లో...



2 లో...

# దేశంపై మతోన్మాద భూతం

## తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు ...

(మొదటి పేజీ తరువాయి...)

హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ , యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత , పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని సుందరంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి , ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తిబండలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి...)

వాన్ రోడ్డుకి పక్కన ఉన్న విద్యుత్ పోల్ ను ఢీకొట్టడంతో అది నేలకొరిగి, దానికి అనుసంధానంగా ఉన్న తీగలు లాగడంతో మరిన్ని ఐదు పోల్స్ వరుసగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో విద్యుత్ శాఖకు సుమారు రూ. 30,000/- వరకు నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా వాన్ డ్రైవర్ భుక్య అజయ్, వాహనంలోని వ్యక్తి ఉమ్మడి రమేశ్ గాయపడ్డారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఎఇ అంబడిపూడి సాయి కిరణ్ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా దమ్మపేట పోలీసులు కేసు నెంబర్ 305/2025, బీఎన్ఎస్ 125(ఎ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రమాదం జరిగితే.. బాధ్యులెవరు?

**ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల్లో విద్యార్థుల రవాణా భద్రతపై పెద్ద ప్రశ్నలు లేవుతున్నాయి. ఫిట్ నెస్ లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా బస్సులు పిల్లలను స్కూళ్లు, కాలేజీలకు తీసుకెళ్తున్న.. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం ఏమీ చూడనట్టు పక్కన కూర్చున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం నడుపుతున్న విద్యాసంస్థల్లోనే భద్రతా ప్రమాణాలు ఇలా గాలికొదిలేయడంతో, తల్లిదండ్రుల్లో అసహనం పెరుగుతోంది. యాజమాన్యం కోట్ల రూపాయలు వెచ్చించి స్కూళ్లను అభివృద్ధి చేస్తుంటే.. ఆ సౌకర్యాలను వాడుకుంటూ కాంట్రాక్టర్లు మాత్రం తమకు నచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కార్మికుల హక్కుల కోసం ఎప్పుడూ పోరాడుతున్నామని చెప్పుకునే ఒక ప్రముఖ కార్మిక సంఘ నేత ఇంటికే చెందిన వ్యక్తి ఈ నిర్లక్ష్యానికి కారణమని బయటపడటం, ప్రశ్నించే వారు కూడా మౌనంగా మారే పరిస్థితి తీసుకొచ్చింది.

### ♦ సింగరేణి స్కూల్ బస్సుల నిర్లక్ష్యం... విద్యార్థులకే ఇబ్బందులు

సాధారణంగా ఏ స్కూల్ బస్సైనా రోడ్డు మీద నడవాలంటే ఫిట్ నెస్, ఇన్సూరెన్స్ తప్పనిసరి. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అధికారులు బస్సులు చెక్ చేసి, అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో చూసే విధానం ఉంటుంది. పేపర్లు లేకపోతే జరిమానాలు, సీజ్ అన్నీ వర్తిస్తాయి. కానీ... "సింగరేణి బస్సులని ఎవరు చెక్ చేస్తారు?" అన్నట్టుగా, ఇల్లందు సింగరేణి స్కూల్ కి బస్సులు నడిపే ప్రైవేట్ కాంట్రాక్టర్ మాత్రం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు బయటపడింది. ఇల్లందు సింగరేణి స్కూల్ కు విద్యార్థులను తరలించేందుకు సుమారు 2 ఏళ్లుగా ఈ బస్సులు ఒక ప్రైవేట్ సంస్థకు కాంట్రాక్టుగా ఇవ్వబడ్డాయి. ప్రతి బస్సుకూ నెలకు దాదాపు రూ. 94 వేల వరకు సింగరేణి సంస్థ చెల్లిస్తుంటే... కాంట్రాక్టర్ మాత్రం ఫిట్ నెస్ చేయించకపోవడం, ఇన్సూరెన్స్ కూడా చేయించకపోవడం భయపెడుతోంది. అయితే ఈ నెల 13న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేయగా ఇక్కడి ఫిట్ నెస్, ఇన్సూరెన్స్ కూడా లేని రెండు బస్సులను సీజ్ చేశారు. దీంతో ఈ నిషం ఒక్కసారిగా బట్టబయలయింది. అయితే వాటికి ప్రత్యామ్నాయంగా వాహనాలని ఏర్పాటు చెయ్యవలసిన భాద్యత సదరు కాంట్రాక్టరూ పై ఉన్న మినమేశాలు లెక్కిస్తున్నాడు. అప్పటి నుంచి వారం గడిచినా.. కాంట్రాక్టర్ "కొత్త బస్సు పంపిస్తా" అని చెప్పి ఇప్పటికీ ఏ బస్సునీ పంపలేదు. దీంతో స్కూల్ కు వచ్చే విద్యార్థులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఎలా పంపాలో తెలియక సందిగ్ధంలో ఉన్నారు.

### ♦ ఏమైనా ప్రమాదం జరిగితే..

ప్రైవేట్ స్కూల్ బస్సులో పాఠశాల నుంచి విద్యార్థులను తరలించే క్రమంలో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారో తెలియని పరిస్థితి. ఆ బస్సులకు ఇన్సూరెన్స్ తో పాటు ఫిట్ నెస్ ఉండాలి. ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ లేకుండా ప్రైవేట్ బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో ప్రైవేట్ కాంట్రాక్టర్ చెలగాటమాడుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం విద్యార్థులను తరలించేందుకు ప్రత్యామ్నాయంగా మరొక బస్సును ఏర్పాటు చేయడంలో ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి సంస్థ సింగరేణి స్కూల్ లో విద్యను అభ్యసించే విద్యార్థులను తరలించేందుకు రెండు బస్సులను కాంట్రాక్టు పద్ధతిలో కేటాయించడం జరిగింది. ఒక్కో బస్సుకు ప్రతినెల సంస్థ రూ. 94వేలను బిల్లుల రూపంలో చెల్లించడం జరుగుతుంది. క్రమం తప్పకుండా ప్రతి నెల ప్రైవేటు బస్సులకు బిల్లులను చెల్లిస్తున్నప్పటికీ ఆ కాంట్రాక్టర్ ఇన్సూరెన్స్ చెల్లించకపోవడం, ఫిట్ నెస్ చెక్ చేయించుకోకపోవడం ఏమిటని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతాం...**

**అజ్మీరా తుకారాం, డివైజియం (పర్సనల్ ), ఇల్లందు**

సింగరేణి పాఠశాల విద్యార్థులను తరలించేందుకు కాంట్రాక్టు పద్ధతిలో కేటాయించిన రెండు బస్సులకు ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ లేవని, సంబంధిత శాఖ అధికారులు సీజ్ చేశారు. ఆయా బస్సులకు క్రమం తప్పకుండా ప్రతి నెల బిల్లులను సింగరేణి సంస్థ చెల్లిస్తుంది. విద్యార్థులను తరలించేందుకు ప్రత్యామ్నాయంగా వాహనాన్ని ఏర్పాటు చేస్తారని కాంట్రాక్టర్ తెలిపారు. విద్యార్థులను తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నాం. సదరు బస్సు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతాం.

### ♦ బస్సు కాంట్రాక్టర్ గా ఓ సింగరేణి కార్మిక సంఘం నేత కుమారుడు!

కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్నమని చెప్పుకునే ఏఐటియుసి కార్మిక సంఘ ప్రస్తుత ప్రధాన నేత కుమారుడే ఇల్లందు సింగరేణి పాఠశాల బస్సు కాంట్రాక్టర్ అని తెలుస్తుంది. ఆ బస్సుకు ఫిట్ నెస్ తో పాటు ఇన్సూరెన్స్ లేకపోవడం వెనుక ఆ ప్రధాన నేత కుమారుడనే ధైర్యమనే విమర్శలు ఉన్నాయి. ఏమైనా జరిగితే కాంట్రాక్టర్ తండ్రి చూసుకుంటాడనే ధీమాలో ఉన్నట్లు సమాచారం. కార్మిక సమస్యలను పరిష్కరిస్తామని చెప్పుకునే ఓ కార్మిక సంఘ ప్రధాన నేత ఇలాంటి వాటిని ప్రోత్సహించడం ఏమిటని, ఏమైనా ప్రమాదం జరిగితే ఏం సమాధానం చెబుతారని పలువురు కార్మికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అయితే సంస్థ వ్యాప్తంగా ఉన్న విద్య సంస్థలకు సంభందించి నడుస్తున్న వాహనాలపై కూడా యాజమాన్యం పూర్తి దృష్టి సారించాలని డిమాండ్ వినబడుతోంది .

# దేశంపై మతోన్మాద భూతం

- ♦ తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే
- ♦ మరోవందేళ్లు ప్రజలతో మమేకం
- ♦ బూటకపు ఎన్ కౌంటర్లతో మావోయిస్టులను చంపడం సరికాదు
- ♦ ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ చేపట్టాలి ఎమ్మెల్యే
- ♦ కూనంనేని, చాడా





**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** దేశంపై మతోన్మాద భూతం రాజ్యమేలుతోంది నీ ఎర్రజెండాలన్నీ ఏకమై ఆ కాషాయి భూతాన్ని తరమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా జోడాఘాట్లో ప్రారంభమైన బస్సు జాత మహబూబా బాద్ జిల్లా మీదుగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాజీవ్ నగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా ఇల్లెందు పట్టణంలోని చేరుకుని పాతబస్టాండ్ సెంటర్ వద్ద సభ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం సమీపంలోని ఇల్లెందు క్రాస్రోడ్కు జాత చేరుకోవడంతో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున వారికి ఘన స్వాగతం వలికారు. అక్కడ్నుంచి ర్యాలీగా బయలుదేరి పాల్వంచకు చేరుకోగా కిన్నెరసాని రోడ్లో భారీబహిరంగ సభ నిర్వహించారు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని, చాడా మాట్లాడుతూ మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమైన ఉన్న అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైనవని, మనుష్యులను హతమార్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేరన్నారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లవుతోందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో మనగలమని, ఇదే స్ఫూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 26వ తేదిన ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపోయిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని అన్నారు, దీనిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతా శనివారం భద్రాచలంలో ముగుస్తుందని తెలిపారు ,ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠారెడ్డి, రాష్ట్ర నాయకులు రెహమాన్, లక్ష్మీ, నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రేస్ ఎల్లయ్య , సుధాకర్, నిమ్మల రాంబాబు, విశ్వేశ్వరరావు, పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో జిఎం(పర్సనల్) సమీక్ష




**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ సి&ఎండి శ్రీ ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టిపిపి మరియు శ్రీరాంపూర్ ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (ఐఆర్&పిఎం) ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు గారు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భముగా ఆమె శ్రీరాంపూర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టిపిపి, శ్రీరాంపూర్ ఏరియాల వారిగా 2023, 2024 సంవత్సరాలలో గుర్తించబడిన దీర్ఘకాలిక గైర్హాజరైన ఉద్యోగులపై తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి, గైర్హాజరు కాకుండా ఇతర కారణాల ద్వారా గుర్తించబడిన కేసులలో తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి, కాంట్రాక్టర్లు మరియు కాంట్రాక్టు కార్మికులను ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు నమోదు చేసే ప్రక్రియ, కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే కార్పొరేట్ బ్యాంక్ సాలరీ ప్యాకేజీ అకౌంట్స్, 2025 సంవత్సరానికి గాను ఇవ్వవలసిన పదోన్నతుల స్థితి/ఏరియాలో ఉన్న ఇతర ఖాళీల భర్తీకి సంబంధించి, ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి యొక్క కులం/ఉప-కుల వివరాలు మరియు ఉద్యోగి కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను నమోదు చేయటం మొదలైన అంశాలపై ఏరియాల వారీగా సంబంధిత ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) ఎస్.వేంకటేశ్వర రావు, మరియు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు ఎస్.అనిల్ కుమార్, సిహెచ్.అశోక్, మోహన్ సింగ్, శ్రీనివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాపారులకు అవగాహన



**ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 17, 18 వార్డుల పరిధిలో ఆర్యవైశ్య మహాసభ, అగ్నిమాపక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూ చౌక్ (కూరగాయల మార్కెట్) సమీపంలో అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఎప్పుడు, ఎక్కడ, ఎలా సంభవిస్తాయో ఊహించడం కష్టమని, కానీ ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత చర్యలతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని తప్పించుకోవచ్చని సూచించారు. ప్రతి వ్యాపార స్థావరంలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని, అవి పని చేస్తున్నాయో లేదో సమయానుకూలంగా తనిఖీ చేయాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్, ఫైర్, పోలీస్ శాఖలకు సమాచారం చేరవేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు.అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యక్ష డెమో నిర్వహించి అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక నియంత్రణ పద్ధతులపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ రకాల అగ్నిప్రమాదాలకు ఏ పరికరాలు ఉపయోగించాలో, వాటి వినియోగం ఎలా ఉండాలో, ప్రమాదాన్ని ఎలా నియంత్రించాలో అనే అంశాలపై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్లు ఎస్ఎఫ్ఓ జి.రామారావు, టి.నాగరాజు, బి.అఖిల్, ఎం.శివకుమార్, మల్సూర్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, తాటిపల్లి సుబ్బారావు, పల్లెర్ల చంద్రశేఖర్, అను, నారాయణదాసు లాహోటి, చందా భద్రం, మనోహర్ తివారి, తాటిపల్లి లక్ష్మణ్ రావు, సైఫా శ్రీనివాస్, సైఫా రాజు, గందే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు




**జూలూరుపాడు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** జూలూరుపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించడం జరిగినది. ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ కాకర్ల పాఠశాల ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పాప కొల్లు పాఠశాల. ఉండగా తెలుగు మీడియంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పడమటి నర్సాపురం సాధించాయి ప్రైవేట్ స్కూల్లో విభాగంలో శ్రీ వశిష్ట విద్యాలయం విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం జరిగినది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వాళ్లు మాత్రమే జిల్లా స్థాయి కి ఎంపిక కాబడతారు ఈ కార్యక్రమ నిర్వహణలో పాపకొల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్ , కాకర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పి సంజీవరావు, జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, ఈ మండల స్థాయి పోటీలు నిర్వహించుటకు ఆర్గనైజింగ్ సెక్రటరీ సురపనేని శాంతకుమారి, బోడ కృష్ణ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ ఉమా, నంద్రుగురు మూర్తి, పి.రామనాథం, రామిశెట్టి శ్రీనివాసరావు, సర్దార్ పటేల్, అరుణకుమారి, ఉమామహేశ్వరి, శకుంతల పాల్గొన్నారు.

## 27న టియుసిఐ శిక్షణ తరగతులు




**కొత్తగూడెం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఈనెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎస్ కే యాకూబ్ షావలి కార్మికులను కోరారు. శుక్రవారం కొత్తగూడెంలో లోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టియుసిఐ కొత్తగూడెం ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి కార్మికుల పాత్ర రెండు విడదీయలేనివని, కార్మికులు లేకుండా ఈ ప్రపంచం ఒక్క క్షణం కూడా మనుగడ సాధించలేదని, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి,కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. దానిలో భాగంగానే జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చిందన్నారు. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గం పైనే ఉందన్నారు. అందులో భాగంగానే కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి, పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మిక వర్గానికి అవగాహన కల్పించడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు.ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.ఈ సమావేశంలో టియుసి జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు, జిల్లా సహాయ కార్యదర్శి పి.సతీష్, టియుసిఐ ఏరియా నాయకులు ఎం.రాజశేఖర్, చంద్రశేఖర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి క్రీడల ముగింపు



**ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైసిఓఎ క్లబ్ లో జరుగుతున్న కంపెనీ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు శుక్రవారం మిగిసాయి. ఈ సందర్భంగా ఏరియా జియం కృష్ణయ్య మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత కసరత్తులు చేయాలని కోరారు. కోల్ ఇండియా లెవెల్ లో జరిగే పోటీలలో సింగరేణి కంపెనీ ఖ్యాతిని చాటాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. అదేవిదంగా 6 రీజియన్ లలో క్రీడాకారులందరూ ఏరియా జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రమ, డీజీయం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఎస్టేట్ అధికారి శివ వీర కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎజి శివ ప్రసాద్, గుర్తింపు సంఘ నేత రాజారాం, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపర్వైజర్ జాన్ వెస్లీ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి. అజయ్, జనరల్ సెక్రటరి దాట్ల శ్రీకాంత్, ఆర్గనైజింగ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మత్సకారుల అభివృద్ధి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**కొత్తగూడెం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** మత్సకారుల అభివృద్ధి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ప్రపంచ మత్సకార దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం గంగ పుత్ర సంఘం భవనం, గాజుల రాజం బస్తిలో ప్రపంచ మత్సకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్సకార సంఘ అధ్యక్షులు డోలి సారయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకూరి ఆనంద్, లక్ష్మీదేవి పల్లి మండల ప్రెసిడెంట్ గంగపుత్ర సంఘం పిల్లి లక్ష్మీనారాయణ, కోశాధికారి డోలి మసూదన్ ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మత్స్యకారుల అభివృద్ధి గురించి ప్రభుత్వం చొరవ చూపాలని, మత్సకారుల జీవనోపాధి కొరకు తీసుకో వలసిన చర్యలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గాజుల రాజం బస్తి గంగ పుత్ర సంఘం అధ్యక్షులు బైరి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి రచ్చ నర్సయ్య, గౌరవ సలహాదారు మద్దెర్ల ధర్మయ్య, సంఘ సభ్యులు కొండ్ర చంద్రశేఖర్, దామెరకుమార స్వామి, పెద్దపల్లి కొమరయ్య, టంగుటూరి కుమార్, ఎరువ శివకుమార్, కటుకూరి రాయలింగు, పిల్లి రాజ మొగిలి పాల్గొన్నారు.


## నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

## క్రాంతి విద్యాలయం చిన్నారి అరుదైన రికార్డు

- నాలుగేళ్ల వయసులో భగవద్గీత అధ్యాయాలలో దిట్ట
- విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారికి సిఫార్సు



**భద్రాచలం టౌన్,నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** భద్రాచలంలోని ప్రముఖ విద్య సంస్థ క్రాంతి విద్యాలయం చెందిన ఎల్ కే జి చదువుతున్న వరద శ్రీ ఎన్వీ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. నాలుగు సంవత్సరాలు వయసులోనే భగవద్గీతలోని రెండు అధ్యాయాలను అవలీలగా వల్లిస్తూ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి దృష్టిలో పడింది. ఈ క్రమంలో ఈ చిన్నారికి జిల్లాలోని అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు అవార్డును హైదరాబాదులో అందించనున్నారు. ఇదే క్రమంలో ఈ వయసు వారు ఎన్ని అధ్యాయాలను చెప్పారనే విషయంపై ప్రపంచ రికార్డ్ అందించే సంస్థలకు విశ్వ గురు వారు పరిశీలనకు పంపించ డం జరిగింది. స్థానికంగా స్టేషనరీ షాపును నిర్వహిస్తున్న సతీష్, లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద పాప శ్రీనిధి చిన్న వయసు నుంచి భగవద్గీతలో పట్టు సాధించింది. ప్రస్తుతం 8 అధ్యాయాలు వరకు అవలీలగా వల్లిస్తుంది. ఈ క్రమంలో శ్రీనిధికి కూడా ఎన్నో అవార్డులు రివార్డులు దక్కాయి. మరోవైపు ఆమె చెల్లి ఎన్వి 4 సంవత్సరాలకి భగవద్గీతపై పట్టు సాధించి భగవద్గీత గొప్పదనాన్ని పదిమందికి తెలిపే ప్రయత్నంలో తన అక్కతో పాటు తన వంతు కృషి నిర్వహించటం అభినందనీయం. ఎన్వీ కృషిని ప్రపంచ రికార్డుల నమోదు చేసే సంస్థలు గుర్తించాలని భావిస్తున్నట్లు క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత తెలిపారు. వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రతి వి ద్యార్థిలో ప్రత్యేకమైన స్కిల్స్ ఉంటాయని అన్నారు. వాటిని గుర్తించి అభివృద్ధి చెందేందుకు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలతో కలిసి పని చేయాలని కోరారు.

## సాటి మనిషి పట్ల సఖ్యతతో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి

- షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింద్



**కొత్తగూడెం, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** ఆదర్శ సమాజం కోసం, శాంతి యుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.ఆదర్శ పొరుగు వారిగా, పొరుగు వారి హక్కులను నెరవేర్చడం కోసం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 21వ తేదీ నుండి నవంబర్ 30 వరకు నిర్వహించబడుతున్న "హం సాయోం కే హుఖుక్ " "పొరుగు వారి హక్కులు" అన్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం పెనగడప పంచాయతీలోని మసీదు లో ఆయన మాట్లాడుతూ , మనిషి సాటి మనిషి తో వ్యవహరించే తీరే నిజమైన ఆరాధన అని, పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో ఉండగా మీరు మాత్రం మీ భార్య పిల్లల తో హాయిగా తింటూ ఆనందాల్లో తెలి ఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారు.దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలి,చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవం చే ప్రమించబడాలి అని అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనంతో మసలుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మాజీద్ రబ్బానీ, మసీదు ఇమామ్ మౌలానా అంజద్, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ రహీం, మైనారిటీ నాయకులు రహీం ఖురేషీ, ఐఎన్టియుసి నాయకులు రజాక్, షబ్బీర్, షమీం, జానీ బాయ్, టి ఆర్ యస్ నాయకులు హమీద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్

- సిఎండి వరుణ్ రెడ్డి. లో వోల్టేజ్ సమస్య లేకుండా ఫైవ్ ఎం వి ఏ బూస్టర్లు ఏర్పాటు.
- కొత్త సబ్ స్టేషన్ లకు స్థల సేకరణ. వినియోగ దారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ.



**గుండాల. ప్రజా జ్యోతి. 21.** వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్తును అందించడమే తమధ్యేయమని ఎన్పిడి సి ఎల్ సిఎండి సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు శుక్రవారం గుండాల మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎన్పీడీసీ ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి నేరుగా వినియోగదారులతో మాట్లాడారు మండలంలోని ముత్తాపురం సాయన్నపల్లి లింగగూడెం గుండాల గ్రామాలలో పర్యటించి వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గుండాల అల్లపల్లి సబ్ స్టేషన్లలో ఫైవ్ ఎంపీఏ బూస్టర్లను ఏర్పాటు చేశామని వీటి ఏర్పాటుతో ఎలాంటి లో వోల్టేజ్ సమస్య ఉండదని వివరించారు ముత్తాపురం సాయన్నపల్లి లింగగూడెం గ్రామాలలో విద్యుత్ సబ్స్టేషన్ కొరకు స్థల సేకరణ చేయాలని వీలైనంత త్వరగా పనులు చేపిస్తామన్నారు రైతులకు కొత్త వ్యవసాయ సర్వీసుల మంజూరుకు మీసేవ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు వీలైనంత త్వరగా మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు గృహ సర్వీసులకు. జూగా లో జరుగుతున్నాయని చెప్పారు ఎక్కడ అంతరాయం లేకుండా వినియోగదారులకు విద్యుత్ అందిస్తామన్నారు మామ కన్ను గుండాల సబ్స్టేషన్ సందర్శించి సిబ్బందితో మాట్లాడారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఆపరేషన్ ఎస్ ఈ మహేందర్ టి జి ఎన్ పి డీసీఎల్ నేషనల్ సిఎండి అనిల్ కుమార్ టీజీ ఎంపీ డి సి ఎల్ ఆపరేషన్ వరంగల్ డి ఈ రంగస్వామి టీజీ ఎన్ పి డీసీఎల్ పాల్వంచ డీఈ ఎం కృష్ణ టి జి ఎన్ పి డి సి ఎల్ భద్రాచలం డి ఈ కే జీవన్ కుమార్ డి ఈ వెంకటేశ్వర్లు డీలు ఏడీఏలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ నాయకురాలు మృతికి నివాళులర్పించిన రజాక్



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** రామవరం సిఆర్పి క్యాంప్ నందు నివాసం ఉంటున్న సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు వాలి మరణించారని తెలియడంతో సిఆర్పి క్యాంప్ లోగల వారి ఇంటికి వెళ్లి ఐఎన్టీయు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టియుసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవల గురించి రజాక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే నాయకురాల్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నే ఉంటూ మంచి నాయకురాలిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ ఏ చిన్న పనైనా పూర్తయ్యదాకా వదిలిపెట్టేది కాదు, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలుని కోల్పోవడం చాలా బాధగా ఉందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. అలాగే పెనగడప వాస్తవ్యులు కాంగ్రెస్ నాయకుడు గోరె బాబు, దిల్దర్ ఖాన్ ల అమ్మ చనిపోయిన వార్త తెలుసుకొని పెనుగడపక లోని వారి ఇంటికి వెళ్లి వారి అమ్మకు ఘన నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం మిత్రులు శ్రేయోభిలాషులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోడు సాగుదారులకు మద్దతుగా మహాధర్నా



**చర్ల, నవంబర్ 21:(ప్రజా జ్యోతి )** చర్ల మండలంలో శుక్రవారం కలివేరు క్రాస్ రోడ్డు అటవీశాఖవైఖరి పైన తిమ్మిరిగూడెం గ్రామ ఆదివాసుల పోడు దారులకి మద్దత్తు గా భారీగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చర్ల మండలం లో మారు మూల ఏజెన్సీ ఆదివాసీ గ్రామల్లో సాగు చేసే పోడుభూముల హక్కు పత్రాలు ఇవ్వాలిఅని కేంద్రరాష్ట్రప్రభుత్వాలు. 2006 అటవీహక్కుచట్టం ప్రకారం 5వ షేడ్యూల్ఏరియాలో ఆదివాసులకు 1/70, పేసా చట్టం ప్రకారం పోడుభూములుకు సాగు చేసే ప్రతి ఆదివాసీ కుటుంబానికి పోడు భూములు పట్టాలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయి అని కానీ అటవీశాఖ అధికాలు సాగు చేసే పోడు భూములపై జేసీబీ యంత్రాంగం తో కంధకాలు తీయటం చట్టవ్యతిరేకం అని ఆదివాసులు పై అటవీ శాఖ దాడులు మాను కోవాలి అని లేనిపక్షంతో ఆదివాసుల ప్రతిఘటన ఉద్యమాలు ద్వారా ఫారెస్ట్ అధికారుల విధానాలు తిప్పి కొడతాం అనిహెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘాలు నాయకులుఆదివాసీహక్కులపరిరక్షణవేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర, ఆదివాసీసంక్షేమపరిషత్ చర్ల మండలం అధ్యక్షులు కంగాల. అభిరామ్, ఆదివాసీగిరిజనసంఘం జిల్లా నాయకులు కారం. నరేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు కోరం. సూరిబాబు, ఆదివాసీసంక్షేమపరిషత్ మండలం కార్యదర్శి కాక. నర్సింహారావు, మూలఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మడకం. చందు, ఆదివాసీ గ్రామల పెద్దలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు మహా భిక్ష

- ఉయ్యూరులో ప్రత్యేక సేవ కార్యక్రమం



**దమ్మపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** అన్నదానాన్ని మహాదానంగా భావిం చే భారతీయ సంప్రదాయాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి మనిషిలో మానవతా విలువలు పెంపొందేలా సేవను ధర్మంగా తీసుకుని ముందుకు సాగుతున్న ఫీడ్ ది నీడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ (సూర్య) జన్మదినం ఈసారి ఒక సేవోత్సవంగా మారింది. పుట్టినరోజు వేడుకలను వైభవంగా కాదు, సేవామయంగా మార్చుతూ ఉయ్యూరులో అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు చేయడం ద్వారా సూర్యనారాయణ–అనురాధ దంపతులు మరొకసారి తమ సామాజిక సేవాభావాన్ని చాటుకున్నారు.మందలపల్లి మాజీ ఉపసర్పంచ్, మాజీ దిశ కమిటీ సభ్యులు అయిన శ్రీ గారపాటి సూర్యనారాయణ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని, శుక్రవారం ఉయ్యూరులో భారీ స్థాయిలో అయ్యప్ప మాలధారుల కోసం భిక్షను నిర్వహించారు. దంపతుల ఆధ్వర్యంలో సుమారు 350 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాదం అందించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాలదారులు ఈ సేవా కార్యక్రమంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గారపాటి సూర్యనారాయణ–అనురాధ దంపతులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భిక్ష ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా అయ్యప్ప మాలదారులు ఈ దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు, పలువురు అయ్యప్ప మాలదారులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో



పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మానవత్వం, సేవ, భక్తి కలిసిన ఈ ప్రత్యేక కార్యక్రమం స్థానికంగా హర్షాన్ని వ్యక్తం చేసింది.

# వనవాసి పరిషత్ కి ఇన్వర్టర్ బ్యాటరీ వితరణ



**చర్ల, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం జవ్వాది కుటుంబ సభ్యుడు, హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి జవ్వాది ప్రశాంత్ తన స్నేహితులు కదిరి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొడ్డు శ్రీనివాస కార్తీక్, వొల్లోజు బాగ్య సహకారంతో చర్ల వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు రూ. 23 వేల విలువ చేసే ఎమరాన్ ఇన్వర్టర్, బ్యాటరీను అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో మల్లాది విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ జవ్వాది ప్రశాంత్ స్నేహితులు ప్రతి ఏటా ఆవాసానికి కావాల్సిన విలువైన వస్తువులను అందచేసి విద్యార్థుల చదువులలో కీలక భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. గత ఏడాది విద్యార్థుల అవసరార్థం ట్రంక్ పెట్టెలను, ఇప్పుడు విద్యుత్ లో అంతరాయం ఏర్పడ్డ సమయంలో చదువులకు ఆటంకం కలగకుండా ఇన్వర్టర్ ను అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. డబ్బు ఉంటే సరిపోదని, ఒక సామాన్యుడు ఉన్నత ఉద్యోగం పొందితే వారిని మనం గౌరవిస్తామని ఈ గౌరవం చదువు ద్వారా లబించిన ఉద్యోగంతోనే వచ్చిందని మనమంతా గుర్తించాలని అన్నారు. జీవితంలో ఎదిగేందుకు ఉపయోగపడేది చదువేనని, చదువు ద్వారా జీవన విదానం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు సమకూరినపుడే చదువు పై దృష్టి ఉంటుందని, ఈ సౌకర్యాలను సమకూర్చడంలో నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ పాత్ర మరువలేనిది ప్రశంసించారు. వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ వనవాసీ విద్యార్థుల సమస్యలను గమనించి వాటిని వేగవంతంగా పరిష్కరిస్తున్న కార్యదర్శి, ఇతర కమిటి సభ్యుల పనితీరు అద్భుతమని అన్నారు. విద్య, జీవన విధానంలో వెనుకబడిన వర్గాల కొరకు సంస్థ పనిచేస్తోందని, విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతోందన్నారు. కమిటీ సభ్యులు విద్యార్థులు చదువుతున్న పాఠశాల ఉపాధ్యాయులతో సంబందాలు కలిగిఉండి, వారు చదువుతున్న తీరును గమనించాలని విజ్ఞప్తి చేసారు. విశ్రాంత ఉపాధ్యాయులు జవ్వాది నరేంద్ర బాబు మాట్లాడుతూ వనవాసీ కమిటి సభ్యుల సమిష్టి కృషి అభినందనీయని అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా వస్తు సేకరణ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. సేవా గుణం కలిగిన కమిటి సభ్యులు ఉండటంతో సంస్థ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు దాతల మనోభావాలకు అనుగుణంగా చదువుకొని బాద్యతను నెరవేర్చాలని పేర్కొన్నారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజం కొరకు అలోచించే సేవాభావం కలిగిన వారే కమిటి సభ్యులుగా ఉంటారన్నారు. అవసరాలను గుర్తించే దాతలు, కార్యదర్శి సంస్థకు లబించడం తమకు వరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధకనపరిచి వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిలయ కమిటీ అద్యక్షులు తాటి పాపారావు, ఉపాద్యాయులు గోగికార్ రాంలక్ష్మణ్, సత్యనారాయణ మూర్తి, సభ్యులు లవన్ కుమర్ రెడ్డి. జవ్వాది కుటుంబ సభ్యులు సతీష్ కుమార్, శ్రీనివాస్, కౌషిక్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## పోలీసు అదుపులో ఉన్న మావోయిస్టులను కోర్టులో హాజరు పరచాలి

- న్యూ డెమోక్రసీ




**గుండాల ప్రజా జ్యోతి 21.** ఆంధ్రప్రదేశ్ విజయవాడలో అరెస్టు చేసిన మావోయిస్టు నాయకులను కోర్టులో హాజరు పరచాలని న్యూ డెమోక్రసీ నాయకులు ముక్తి సత్యం కొమరం సీతారాములు డిమాండ్ చేశారు శుక్రవారం వారి పేరిట ప్రకటన విడుదల చేశారు సిగ్మా ఎన్కౌంటర్ను ఖండిస్తూ నిరసన తెలిపినట్లు వారు రక్తంలో తెలిపారు ఆపరేషన్ కగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు మోడీ అమిత్ షా ప్రభుత్వాలు 2026 మార్చి నాటికి నక్సలైట్లు లేని దేశంగా మారుస్తామని ప్రకటించడం విచారకరమని అందులో భాగంగానే దేశ పౌరులను ఎన్కౌంటర్ పేరు చంపుతున్నారని వారు ఆ పట్టణంలో పేర్కొన్నారు దేశంలో పేదరికం నిరుద్యోగం అసమానతలు లేని దేశంగా ప్రకటించాలే తప్ప ప్రశ్నించే వారిని అంతమొందించడం విడ్డూరమన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అరె నరేష్ యాసారపు వెంకన్న పరిష్క రవి పెండేకట్ల పెంటన్న ఈసం నాగేశ్వరరావు చింత నరసయ్య పాయం రమేష్ పాల్గొన్నారు.

## చర్ల సిహెచ్ సి లో ఒకేరోజు మూడు ప్రసూతి ఆపరేషన్లు



**చర్ల, నవంబర్ 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని సిహెచ్ సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, డి సి హెచ్ రవిబాబు చొరవతో చర్ల మండలంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య సదుపాయాలు రోజురోజుకీ మెరుగు పడుతున్నాయి. శుక్రవారం ఒకే రోజు మూడు ప్రసూతి ఆపరేషన్ చేసారు. చర్ల సి హె చ్ సి లో ప్రసూతి సేవలు కూడా అందుబాటులోకి రావటంతో మండల వాసు లు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు.చర్ల సిహెచ్ సి లో వైద్య సదుపాయాలు మెరుగు పడటంతో చర్ల మండల వాసులు వైద్య సదుపాయాలనివినియోగించుకుంటున్నారు. డెంటల్ వైద్యులతో ప్రారంభమైన సిహెచ్ సి నేడు ఎంబీబీఎస్ ,చిన్నపిల్లల డాక్టర్ ,మత్తు డాక్టర్ ,స్త్రీ వైద్య నిపుణులు ఇలా రోజురోజుకీ మెరుగైన వైద్య సదుపాయాలతో మండల వాసులకు వైద్య సేవలు అందిస్తున్నారు. కిడ్నీ బాధితులకు డయాలసిస్ లాంటి సదుపాయాలు కూడా అందుబాటులో ఉండటంతో మండల వాసులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకుంటున్నారు . రానున్న రోజుల్లో 10 కోట్ల వ్యయంతో అదనపు భవనం నిర్మించినట్లయితే మరింతగా వైద్య సేవలు మెరుగుపడి చర్ల మండల వాసులకు ఉపయోగకరంగా మారుతాయని మండల వాసులు అభిప్రాయపడుతున్నారు.

## ఇసుక లారీ పల్టి



**చర్ల, నవంబర్ 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండల పరిధిలోని తేగడ తాలిపేరు వంతెన వద్ద శుక్రవారం ఇద్దరు యువకులు కొత్తపల్లి నుండి ద్విచక్ర వాహనంపై భద్రాచలం వెళ్తున్న సమయంలో దండిపేట క్రాస్ రోడ్డు వద్ద సుబ్బంపేట ర్యాంప్ లో నుండి ఇసుక లోడుతో వస్తున్న లారీ డ్రైవర్ మూలమలుపు వద్ద మితిమీరిన వేగంతో వస్తున్న ద్విచక్ర వాహనదారులను గమనించి వాహనాన్ని పక్కకు తప్పించబోయే సమయంలో పల్టీ కొట్టడం జరిగిందని.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్పంగా గాయపడగా ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణం మైనర్లు వాహనాలు నడపడం వల్లనే చోటు చేసుకుంటున్నాయని కావున తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని లారీ డ్రైవర్ తెలిపారు.

## సహకార వారోత్సవాల్లో కో ఆపరేటివ్ సొసైటీ సేవా కార్యక్రమం



**పాల్వంచ (టౌన్ ),నవంబర్ 21(ప్రజా జ్యోతి ):** సహకార వారోత్సవాల సందర్భంగా కేటీపీఎస్,బిటీపిఎస్ & వై టీ పి ఎస్ ఎంప్లాయిస్ కో – ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్,తరఫున శుక్రవారం రోజు పాల్వంచ మండలంలోని గాజులగూడెం ప్రభుత్వ టీ డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు బెంచెస్,స్కూల్ బాగ్స్, బుక్స్, పెన్స్, ప్లేట్స్ మరియు గ్లాస్సెస్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా వారి విద్యా అభివృద్ధికి తోడ్పడడం,ఈ సేవా కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పాలకవర్గం వెల్లడించింది.పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సర్వీస్ ప్రోగ్రామ్స్ భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పాలకవర్గం ప్రకటించింది.

## ప్రచార జాతకు స్వాగతం పలికిన సిపిఐ నాయకులు



**టేకులపల్లి,నవంబర్ 21,ప్రజాజ్యోతి:** టేకులపల్లి లో సిపిఐ రాష్ట్ర ప్రచార జాతకు ఘనంగా సిపిఐ నాయకులు శుక్రవారం స్వాగతం పలికారు. ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రచార జాత టేకులపల్లి వచ్చిన సందర్భంగా రాష్ట్ర నాయకులకు ఘనంగా స్వాగతం పలికిన టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల, మండలాల నాయకులు కార్యకర్తలు. భారత గడ్డపై సిపిఐ కి 100ఏళ్ళు అసమానతలు లేని సమసమాజ స్థాపనే కమ్యూనిజం అంతిమ లక్ష్యం అని అన్నారు.

## చోరీ కేసులో దొంగ అరెస్టు

**కొత్తగూడెం,నవంబర్ 21(ప్రజాజ్యోతి):** కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగయ్య గడ్డలో మామిడి శెట్టి శ్రీదేవి ఇంటిలో అక్టోబర్ 10 రాత్రి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు వస్తువులు దొంగిలించిన నాగయ్య గడ్డకు చెందిన వేముల సంపత్ , వృత్తి లారీ డ్రైవర్ ను శుక్రవారం పట్టుకున్నారు.14 నెంబర్ బస్తి వద్ద వెటర్నరీ ఆసుపత్రి ఎదురుగా కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, ఎస్సై మనిషా, కానిస్టేబుల్ బుచ్చి రాములు ,రాజా, ప్రశాంత్ లు వాహనముల తనిఖీ నిర్వహిస్తుండగా అటుగా వచ్చుచున్న ముద్దాయి వేముల సంపత్ పోలీసులను చూసి పారిపోతుండగా సిఐ సిబ్బందితో వెంబడించి పట్టుకొని విచారించగా మామిడి శెట్టి శ్రీదేవి ఇంట్లో తాను మరి ఒక వ్యక్తి కలిసి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు అని దొంగతనం చేసిన బంగారు ఉంగరం మూడు గ్రాముల బరువు గలదానని పోలీసు వారికి చూపించి దానిని అమ్ముకొనుటకు వెళుతున్నానని చెప్పగా సిఐ ఇరువురు పంచుల సమక్షంలో పంచనామా జరిపి అతనిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు తెలిపారు.

## పరస్పర సహకారంతో సత్సమాజ నిర్మాణం

- సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఉస్మాన్ ఖాన్

**ములకలపల్లి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** నేటి ఆధునిక జీవన విధానంలో మనిషి సాటి మనిషిని గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని సీనియర్ జర్నలిస్ట్ యండి. ఉస్మాన్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురంలో జమాతె ఇస్లామీ ఆధ్వర్యంలో 'పొరుగువారి హక్కులు' ఉద్యమ పాంప్లెంట్లు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 21 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జెఐహెచ్ ఆధ్వర్యంలో ఇరుగు, పొరుగు హక్కులకు సంబంధించి సమాజంలో అవగాహన కల్పించడానికి అవగాహనా సప్తాహం నిర్వహించనున్నట్లు తెలిపారు. మనమంతా సమాజంలో ఒక చోట కలసీ మెలసీ సహజీవనం చేస్తున్నప్పుడు ఇరుగూ, పొరుగు హక్కులను కూడా గమనంలో ఉంచుకోవాలన్నారు. పొరుగు వారితో సత్సంబంధాలు శాంతియుత సహజీవనానికి సోపానాలని, ఇవి మనిషితనాన్ని చిత్రిక పట్టే నైతిక విలువలని ఆయన అన్నారు. వేగంగా మారుతున్న ఈ కాలంలో మతపరమైన విభజనలు, అపార్థాలు, మనుషుల మధ్య పెరుగుతున్న దూరాలు మన సామూహిక జీవనాన్ని దెబ్బ తీస్తున్నాయి. ఇలాంటి సమయంలో పొరుగువారి పట్ల సత్సంబంధాలు పరస్పర గౌరవానికి, ప్రేమకు, శాంతికి మార్గదీపికలని ఆయన చెప్పారు. పరస్పర సహకారం, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలుపంచుకోవడం సత్సమాజ నిర్మాణానికి అవసరమన్నారు. కార్యక్రమంలో జమాత్ జిల్లా అధ్యక్షులు షరీఫ్ , సభ్యులు ఎస్కే జాఫర్ , వాజిద్ , రిజ్వాన్ అన్వర్ , జబ్బార్ , జమీర్ , షబ్బీర్ , బాజీబాబ, వసీం, కౌసర్ , సొహైల్ తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట నియోజకవర్గ రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- నిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే జారె సూచనలు







**దమ్మపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారికి అత్యుత్తమ వైద్యం అందించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ,శుక్రవారం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులు ఇక్కడ చికిత్స పొందుతున్న సంగతి తెలుసుకున్న వెంటనే, వారిని స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు.రోగులందరికీ ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే జారె, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి చికిత్స ప్రక్రియ, జరుగుతున్న వైద్యం గురించి నిమ్స్ వైద్య బృందంతో చర్చిస్తూ,అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రతి రోగికి మరింత మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అదేవిధంగా సర్జరీలు అవసరమైన రోగులందరికీ ప్రభుత్వం ద్వారా యల్.వో.సి జారీ చేసి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించేలా ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సేవలో భాగంగా రోగుల చికిత్సను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సందర్శన సందర్భంగా ఆసుపత్రి అధికారులతో ఆయన పలు అంశాలు చర్చించి, రోగుల వైద్యం విషయమై అవసరమైన సూచనలు చేశారు.

## ఎంఈఓపై దాడి చేసిన ఉపాధ్యాయుడు సస్పెండ్

**ఇల్లెందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** ఇల్లందులో ఎంఈఓపై దాడి చేసిన ఉపాధ్యాయుడు శంకర్‌ను శుక్రవారం అధికారులు సస్పెండ్ చేశారు. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా ఇల్లందు మండల విద్యా అధికారీ (ఎంఈఓ), సుభాష్ నగర్ స్కూల్ హెచ్ యం ఉమా శంకర్ మధ్యాహ్నం సంతకం ఉదయాన్నే చేస్తున్నాడని ఉపాధ్యాయుడు శంకర్ ను ప్రశ్నించారు. దీనిపై అసహనానికి గురైన ఉపాధ్యాయుడు శంకర్ ఎంఈఓపై దాడి చేశాడు. తాను పనిచేసిన పాఠశాలల్లో తోటి ఉపాధ్యాయులతో దురుసుగా ప్రవర్తించిన శంకర్‌ను గతంలో సైతం క్రమశిక్షణ చర్యలకు గురయ్యాడని తెలుస్తుంది. అయితే ఉపాధ్యాయుడు శంకర్ తీరుమారకపోవడంతో జిల్లాపరిషత్ విద్యా శాఖ అధికారి (డిఈఓ) సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## మండల స్థాయిలో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ

- దమ్మపేట చెకుముకి టాలెంట్ పరీక్షలో సెయింట్ మేరీస్ విద్యార్థులకు మొదటి మూడు ర్యాంకులు



**దమ్మపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** దమ్మపేట జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి మండలస్థాయిలో మెరిశారు. ఈ పరీక్షలో డి. సతీష్ (10వ తరగతి), ఎస్. సమీరా రేష్మ (9వ తరగతి), ఎస్. హర్షిద్ పాషా (8వ తరగతి) వరుసగా మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి జిల్లాస్థాయి పరీక్షకు అర్హత పొందారు.విద్యార్థుల ఈ ప్రతిభపై పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజారత్నం హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ నెల 28వ తేదీన కొత్తగూడెంలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఈ విజయంతో పాఠశాల వాతావరణంలో ఆనందం నెలకొంది.

# గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికే ఉద్దీపకం వర్క్ బుక్

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**పినపాక,నవంబర్ 21(ప్రజాజ్యోతి):** గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు పినపాక మండలంలోని రామాంజనేయ పురం, దుగినేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల , వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, ముఖ్యంగా చదువులో వెనుక పడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలన్నారు. పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్-2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు అర్థం చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉద్దీపకం వర్క్ బుక్ -2 నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో పిల్లలకు తప్పనిసరిగా ప్రతి అంశం తెలిసేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ముత్తయ్య మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ని ఢీకొని ఇద్దరికీ గాయాలు

**టేకులపల్లి,నవంబర్21,ప్రజాజ్యోతి:** మండలంలోని హై స్కూల్ ఎదురుగా టీవీఎస్ ఎక్సెల్ ట్రాక్టర్ ని ఢీకొట్టిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం కిష్టారం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు వెంకటేశ్వర్లు,కార్తీక్ వీళ్ళిద్దరూ టీవీఎస్ ఎక్సెల్ మీదు రుక్మ తండా వెళ్లి తిరిగి వస్తుండగా టేకులపల్లిలోనే హైస్కూల్ వద్ద ట్రాక్టర్ సడన్ గా బ్రేక్ వేయడంతో వెనకాల నుంచి వచ్చిన టీవీఎస్ ఎక్సెల్ ఢీకొనగా వెంకటేశ్వర్లు తలకు తీవ్రమైన గాయం అవ్వడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించి క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## మతోన్మాదుల ఆరాచాకాల పై పోరాడేది కమ్యూనిస్టులే

- సిపిఐ బస్సు యాత్రకు జూలూరుపాడులో ఘన స్వాగతం





**జూలూరుపాడు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నరసింహ అన్నారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గద్వాల నుండి ప్రారంభమైన బస్సు జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడుకు చేరుకుంది. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ అంబేద్కర్ కూడలి వరకు సీపీఐ జూలూరుపాడు మండల నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికారు, అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నర్సింహ లకు పార్టీ నాయకులు పూలమాలలు, ఎర్రని కండువాలుకప్పి స్వాగతం పలికిన అనంతరం కొడాలి వద్ద ప్రసంగిస్తూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం,తో పాటు అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు.ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి,యువజన, మహిళా కార్మిక,కర్షక,మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నది. బూటకపు ఎన్కౌంటర్ లు, బిజెపికి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజా స్వామిక వాదులు, రోడ్ల మీదికి రావాలని అన్నారు. అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ మరింత త్యాగాలకు సిద్ధపడుతూ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా జాతాకు నాయకత్వం వహిస్తున్న బాల నర్సింహ. మాట్లాడుతూ 100 వసంతాల సీపీఐ అశేష త్యాగాలు చేసిందని, అధికార కాంక్ష ఉదేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజాకీయాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని, అందుకే ప్రజల కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐ ను ఆదరించాలని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి తండ్రి సురేష్, సిపిఐ వైరా ఇంచార్జ్ ఎర్ర బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేందర్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, షేక్ నాగుల మీరా, పొన్నగంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, కొండ వీరయ్య, గుడిమెట్ల సీతయ్య కంచర్ల రాఘవేంద్రరావు, గొల్ల మల్ల సామేలు, పసుపులేటి పవన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# జన గణన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంటాయి

- ఆర్టిఐ, కోర్టుల ద్వారా కూడా సమాచారాన్ని పొందలేరు
- జన గణన అధికారులకు ప్రజలు సమాచారం నిష్పక్షపాతంగా అందించండి
- పూర్తిస్థాయిలో డిజిటల్ రూపంలో సర్వే
- ప్రీ టెస్ట్ జనగణన సర్వే దేశానికి ఆదర్శం కావాలి
- జన గణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పినపాక,నవంబర్ 21(ప్రజాజ్యోతి):** జనగణన ప్రక్రియలో సవాళ్లు, సమస్యలను గుర్తించడం కోసం ప్రీ టెస్ట్ జనగణ కార్యక్రమం డిజిటల్ రూపంలో నిర్వహించడం జరుగుతుందని జనగణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ అన్నారు. శుక్రవారం పినపాక రైతు వేదికలో జనగణన ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం ఉపయోగించే మొబైల్ యాప్, ఇతర డిజిటల్ సాధనాలను పరీక్షించడం,ముందు గా సిద్ధం చేసుకున్న ప్రశ్నలు, పద్ధతులను మూల్యాంకనం చేయడం, లాజిస్టిక్స్, శిక్షణ ప్రభావం, ప్రింటింగ్ ప్రక్రియలు వంటి వాటిని అంచనా వేయడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఎటువంటి అనుమానాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం, నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం లో జరుగుతుందని తెలిపారు.అనంతరం జనగణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ మాట్లాడుతూ ప్రీ-టెస్ట్ జనగణన అనేది 2027లో జరగనున్న జాతీయ జనగణనకు ముందు నిర్వహించే ఒక పరీక్ష అన్నారు. ఇది నవంబర్ 10 నుండి 30 జరుగుతోందన్నారు.పినపాకలో 7 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. 44 మంది టీచర్లకు ఎన్యుమరేటర్లగా, ఏడుగురికి సూపర్వైజర్లుగా బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ సర్వేలో కుటుంబాల వివరాలతో పాటు, ఆహార అలవాట్ల వంటి ప్రశ్నలు ఉంటాయన్నారు.డిజిటల్ పరిజ్ఞానంతో మొదటిసారిగా, డేటాను సేకరించడానికి ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తారని తెలిపారు. మొబైల్ యాప్ లో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఒక్కో ఎన్యూరేటర్ కు సుమారు 150 నుంచి 200 ఇండ్లను కేటాయించామన్నారు. వారి సెల్ఫోన్లలో డిజిటల్ లేఅవుట్, హౌస్ లిస్టింగ్ అనే రెండు యాప్ లను ఇన్స్టాల్ చేశామని ప్రస్తుతం ఆయా ఇండ్లలోని కుటుంబాల వివరాలన్నీ ఈ యాప్లోనే నమోదు చేస్తున్నారని తెలిపారు.భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం అధికారికంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రజలు తమ గృహ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కూడా కల్పించారని తెలిపారు. ఈ ప్రీ-టెస్ట్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, గ్రామాల ప్రాజెక్టుల వారీగా లే-అవుట్ మ్యాప్‌లను సిద్ధం చేశామన్నారు.గృహాల సంఖ్య, కుటుంబ సభ్యులు, సౌకర్యాల వివరాలు, గృహ నిర్మాణం, విద్యుత్, నీటి వసతుల వంటి అంశాలను సేకరించి పూర్తిస్థాయిలో డిజిటల్ చేస్తున్నామని తెలిపారు. అధికారులు సేకరించిన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచబడతాయని, ఆర్టిఐ ద్వారా కూడా ఈ సమాచారాన్ని సేకరించలేరు అన్నారు. కోర్టుకు కూడా ఈ సమాచారాన్ని అడిగే హక్కు లేదని తెలిపారు. కావున ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలన్నారు. కనుక ప్రజలు ముఖ్యమైన ఈ ప్రక్రియలో పాల్గొని, మీ సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయగలరని ఆమె కోరారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దేశంలో ఏ ప్రాంతం వారు ఉన్నా, ఇతర దేశాల వారు ఉన్నా కూడా ఈ గణనలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి అనుమానాలు లేకుండా ఇంటికి వచ్చే జనకరణ అధికారులకు ప్రజలు పూర్తి వివరాలు తెలియజేయవచ్చని కోరారు. మీరు ఉన్న ఇంటి వద్ద మాత్రమే సర్వే నిర్వహిస్తామని తెలిపారు. పూర్తికానీ ఇళ్ల వద్ద సర్వే జరగదని తెలిపారు. అనంతరం ఎన్యూరేటర్ లు యాప్ లో వచ్చిన సమస్యలను కలెక్టర్, డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆ సమస్యల విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి..

- అఖిలపక్ష పార్టీల డిమాండ్



**టేకులపల్లి, నవంబర్21, ప్రజాజ్యోతి:** బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం టేకులపల్లి సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మావోయిస్టు నాయకులను సానుభూతిప రులను ప్రజలను పెద్దఎత్తున బూటకపు ఎకౌంటర్లో హత్య చేస్తున్నారని ఈ హత్యాకాండము నిలిపివేయాలని డిమాండ్ టేకులపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జా,సి పి ఐ నాయకులు ఐతా శ్రీరాములు, మాస్ లైన్ డివిజన్ నాయకులు జర్పుల సుందర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి ఎట్టి. ప్రశాంత్ మాట్లడుతూ దేశంలో కొనసాగుతున్న ఆకలి చావులను పేదరికాన్ని నిర్మూలించడం ద్వారా దేశంలో ప్రశ్నించే అవకాశం లేకుండా చేయవచ్చు అని అలా కాకుండా దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి. పేదరికం దారిద్రం ఆకలి సావులను నివారించకుండా ప్రశ్నించే వారిని ఎదురు కాలుతుల పేరుతో పట్టుకొని కాల్చి చంపుతున్నారని ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని మావోయిస్టు నాయకుల నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పోలీస్ బలగాలను మోహరించి మావోయిస్టులపై యుద్ధం చేస్తూ అంతం చేస్తున్నాయని లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను కూడా పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని అదేవిధంగా పోలీసు అదుపులో మావోయిస్టు ముఖ్య నాయకులు పోలీసుల అదుపులో ఉన్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని నిజంగా పోలీసుల అదుపులో మావోయిస్టులు ఉంటే వారి ప్రాణానికి హాని తలపెట్టకుండా కోర్టులో అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, భూక్య నర్సింగ్, మాజీ సర్పంచ్ భూక్య కీరియా, బానోత్ వెంకట్రావు, గూగులోతు రామచంద్, బోడ మంచా, ఆంగోత్ బాలు, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, నాయకులు భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విద్యార్థినిలు,విద్యార్థుల ప్రతిభ

**టేకులపల్లి,నవంబర్21,ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీలు ఎస్.హర్షిత, ఎండీ. జువేరి యా, కే. షణ్ముఖి లు తెలుగు మీడియంలో జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి విద్యార్థులు సాయి తేజ్, లాస్య, అకిరానంద్ ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.వీరికి టేకులపల్లి జిహెచ్ఎస్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ బహుమతులు అందజేశా రు.ప్రధానో పాధ్యా యుడు మాట్లాడుతూ చదువులోనూ మీ వ్యక్తిగత జీవితంలోను ఉన్నతంగా ఉండాలని మీరు చదువు కుని మీ ఉపాధ్యాయుల కు,తల్లిదండ్రులకు మంచి పేరుని తేవాలని,అలాగే విద్య వల్ల ఉన్న తమైన శిఖరాలను అవరోదించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రంగా రావు, పి.స్వరూప,పార్వతి పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన







**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌ను శాస్త్రీయ ఆధారాలతో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించిన దిశలో, ఇండియా హౌస్ ప్రతినిధి బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా ప్రకటించారు, జాహ్నవి, సోనల్ ఘోడ్గే, మురళి (డిప్యూటీ కలెక్టర్) లతో కూడిన ఈ బృందం సహజ వనరులు, పర్యావరణ వ్యవస్థ, అడవి సంరక్షణ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల వంటి అంశాలను పరిశీలిస్తూ పలు ప్రాంతాలలో ప్రత్యక్ష సమాచారం సేకరించింది. ఈ పర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలను సందర్శించిన బృందం, గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్వనీకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలు, పునరావాసం చేసిన గనుల ప్రాంతాల్లో అమలు చేస్తున్న జీవవైవిధ్యం సంరక్షణ కార్యక్రమాలపై అధికారులు ఇచ్చిన వివరాలను సమగ్రంగా పరిశీలించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలలో సింగరేణి సంస్థ చేపడుతున్న నాణ్యతా ప్రమాణాలను కూడా బృందం అధ్యయనం చేసింది. అనంతరం కిన్నెరసాని అభయారణ్యం ,కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించిన బృందం, అభయారణ్యంలో అరుదైన వృక్షజాతులు, జంతువులు, అడవి సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ అధికారులు వివరించారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు ,డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అడవుల ప్రస్తుత స్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలు , నేల ధూపాన్ని నిరోధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా ములకలపల్లి మండలం లోని మాదారం గ్రామంలోని నాయకపోడు మాస్క్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, మాస్క్ తయారీలో వినియోగించే చెక్క మూలాలు, వాటి వల్ల అడవులపై పడే ప్రభావం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల అమలు వంటి అంశాలను బృందం సమీక్షించింది. అనంతరం దమ్మపేటలోని ఆయిల్ పామ్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి విధానాలు, పరిశ్రమ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారులు అందించిన వివరాలను అధ్యయనం చేశారు. ఈ విస్తృత క్షేత్ర అధ్యయనంలో బృందం జిల్లాలోని సహజ వనరులు, అటవి వ్యవస్థ, పరిశ్రమల పర్యావరణ ప్రభావం, గ్రామీణ జీవన విధానాలు వంటి పలు కీలక రంగాలపై వివరాలను సేకరించింది. ఈ సమాచారం మొత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో రూపుదిద్దుకుంటున్న జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్ తయారీలో ప్రధాన ఆధారాలుగా ఉపయోగించబడనున్నాయని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.